**ఆకాశవాణి**

**హైదరాబాదు కేంద్రం**

**జాతీయ వార్తలు**

**తేదీ : 22.06.2017** **సమయం : 19.05 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. రాష్ట్రపతి ఎన్నికకు ప్రతిపక్షం అభ్యర్థిగా లోక్‌సభ మాజీ స్పీకర్  మీరాకుమార్ ఎన్నుకోనున్నారు.

2. వస్తుసేవల పన్ను ప్రవేశపెట్టేందుకు సహకరించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తదితరులకు కేంద మం్రతిమండలి కృతజ్ఞతలు తెలిపింది.

3.స్టాక్ మార్కెట్‌లో పుణె నగరపాక సంస్థ రుణపత్రా విక్రయాన్ని కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు ఇవాళ ప్రారంభించారు.

4. ఆఫ్ఘనిస్తాన్‌లోని హెల్మండ్ ప్రొవిన్స్ రాజధాని లష్కర్‌గా ఈరోజు ఒక బాంకు వద్ద ప్రజలు తమ జీతాలు విత్ డ్రా చేసుకోవడానికి క్యూలలో నిలబడి వుండగా శక్తివంతమైన కారు బాంబు పేలుడు జరిగి 29 మంది మరణించారు..

5. ఈరోజు సిడ్నీలో జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ సిరీస్ బాడ్మింటన్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి పివి సింధు, సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్, సాయి ప్రణీత్ ప్రవేశించారు.

****************

రాష్ట్రపతి ఎన్నికకు ప్రతిపక్షం అభ్యర్థిగా లోక్‌సభ మాజీ స్పీకర్  మీరాకుమార్ ఎన్నుకోనున్నారు. ఈ సాయంత్రం  న్యూఢిల్లీలో జరిగిన ప్రతిపక్ష సమావేశానంతరం కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ ఈమేరకు ప్రకటించారు. సోనియా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో మాజీ ప్రధాని మన్మోహన్‌సింగ్, సిపిఐం నేత, ఆర్జేడి అధినేత, ఎన్సీపీకి చెందిన శరద్‌పవార్, ఎస్‌పి నాయకుడు, బిఎస్పీ నాయకులు, డిఎంకె నాయకురాలు తదితరులు హాజరయ్యారు. ఇలావుండగా రేపు ఉదయం 11.30 గంటలకు ఎన్‌డిఎ అభ్యర్థి కోవింద్ తమ నామినేషన్ దాఖలు చేయనున్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఎన్డీయే సీనియర్ నాయకులు, ఈ కార్యక్రమానికి హాజరవుతారు. 17 ప్రతిపక్షాలు ఏకగ్రీవంగా మీరాకుమార్ అభ్యర్థిత్వాన్ని నిర్ణయించారని కాంగ్రెస్ నేత గులాంనబీ ఆజాద్ విలేఖర్లకు తెలిపారు.

------------------

వస్తుసేవల పన్ను ప్రవేశపెట్టేందుకు సహకరించిన రాష్ట్రాల ముఖ్యమంత్రులు, తదితరులకు కేంద మం్రతిమండలి కృతజ్ఞతలు తెలిపంది. స్వతంత్ర భారతంగా జిఎస్‌టి అతి పెద్ద పన్ను సంస్కరణ అని, ప్రపంచంలో ఏ ఫెడరల్ విధానంలోనైనా అత్యంత ప్రభావవంతమైన పరోక్షపన్ను సంస్కరణ అని ఈ మంత్రిమండలికి అధ్యక్షత వహించిన ప్రధాని మోదీ ఒక తీర్మానాన్ని ఆమోదించారు. వ్యాపారాన్ని సరళతరం చేసే ఈ సంస్కరణ, సామాన్యుడిపై పన్ను భారం తగ్గిస్తుందని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. జాతీ సమగ్రతకు, ఇది ఒక ప్రకాశవంతమైన ఉదాహరణ అని పేర్కొన్నారు.

------------

త్వరలో అమలు కానున్న వస్తుసేవల పన్నుజాతీయ మార్కెట్ ఏర్పాటుకు దోహదపడడమే కాక దీర్ఘకాలంలో మొత్తమ్మీద పన్నులను తగ్గిస్తుందని భారతీయ రిజర్వ్ బ్యాంకు గవర్నర్ ఉర్జిత్ పటేల్ ఈరోజు అన్నారు. ముంబయ్ లో ఈరోజు జరిగిన వాణిజ్య పరిశ్రమల సమాఖ్య కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ డిజిటలీకరణ విప్లవంలో జిఎస్‌టి ఒక భాగమని, పరోక్షపన్నుల సంస్కరణలతో కలసి, పన్ను పరిధిని విస్తృత పరిచే సమర్థత

కలిగి వుందని అన్నారు. రాష్ట్రాలలోను, రాష్ట్రాల మధ్య సరకుల రవాణాలో అనేక అవకతవకలను జిఎస్‌టి తగ్గిస్తుందన్నారు.

-------------

వచ్చే నె నుంచి అమలులోకి రానున్న వస్తుసేవ పన్ను`జిఎస్‌టి విధానం కింద నమోదును ఈ నె 25 నుంచి తిరిగి ప్రారంభిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. ఈ మేరకు ప్రస్తుతం ఎక్సైజ్, సేవాపన్ను, వ్యాట్ కిందగ పన్ను చెల్లింపుదాయి ఈ అవకాశాన్ని వినియోగించుకోవాని కేంద్ర రెవెన్యూ శాఖ కార్యదర్శి హస్‌ముఖ్ అధియా తెలిపారు. ఇందుకు సిద్ధంగా ఉన్నవారు జిఎస్‌టి వెబ్‌సైట్ ద్వారా తమంతట తాము నమోదు చేసుకోవచ్చునని ఆయన విలేకరుతో మాట్లాడుతూ వివరించారు. ఇప్పటికే రెండు విడతలుగా సాగిన కార్యక్రమం కింద దేశంలోని పన్ను చెల్లింపుదారులో 80 క్షమంది నమోదు చేసుకున్నారని తెలిపారు. తద్వారా 80 శాతం వ్యాపారులు జిఎస్‌టి నెట్‌వర్క్‌లోకి మారినట్లయిందని వివరించారు.

-------------

స్టాక్ మార్కెట్‌లో పుణె నగరపాక సంస్థ రుణపత్రా విక్రయాన్ని కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు ఇవాళ ప్రారంభించారు. ఈ మేరకు బొంబే స్టాక్ ఎక్స్చేంజిలో ఆయన ఇవాళ గంట మోగించి బాండ్ల అమ్మకానికి శ్రీకారం చుట్టారు. అహ్మదాబాద్ నగరపాక సంస్థ 1998లో తొలిసారి ఇలా బాండ్లను విక్రయించింది. ఈ నేపథ్యంలో పుణె నగరపాక సంస్థ దేశంలోనే అత్యంత భారీస్థాయిలో ఇప్పుడు 2,264 కోట్ల రూపాయ మిపైన బాండ్లను అమ్మకానికి పెట్టింది. ఈ బాండ్లద్వారా వచ్చే లాభా నేరుగా పుణె నగరపాక సంస్థకే చేరుతాయి. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు మాట్లాడుతూ` తన చేతిమీదుగా వినిపించిన ఘంటానాదం దేశంలో పట్టణ పునరుజ్జీవనాన్ని ప్రతిధ్వనింపజేసే సంకేతంగా అభివర్ణించారు. మౌలిక సదుపాయా భారీ కొరతను తీర్చడానికి నగరాు మరిన్ని వనరును

సమకూర్చుకోవాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ దిశగా చేపట్టిన కొత్త మార్గా అన్వేషణలో మున్సిపల్ బాండ్ల విక్రయం కూడా ఒకటని చెప్పారు.

---------------

ఇరాక్‌లోని మోసుల్ నగరంలో చారిత్రక భారీ మసీదు అల్`నూరీని ఇస్లామిక్ స్టేట్- ఐఎస్ ఉగ్రవాద సంస్థ ధ్వంసం చేయడంపై ప్రధానమంత్రి హైదర్ అల్`అబాదీ స్పందించారు. తాము పూర్తిగా ఓటమి పాయ్యామని ఈ విధ్వంసం ద్వారా ఆ ఉగ్రవాద సంస్థ స్వయంగా ప్రకటించుకున్నదని ఆయన పేర్కొన్నారు. కాగా, ఆ సంస్థ అధీనంలో ఉన్న మోసుల్ నగరంలోకి చొచ్చుకొస్తున్న ప్రభుత్వ అనుకూ దళాను నివరించడానికే ఉగ్రవాదు ఈ దుశ్చర్యకు ప్పాడ్డారని సైనికాధికాయి తెలిపారు. కాగా, తమ యుద్ధ విమానం దాడిలో మసీదు ధ్వంసమైనట్లు ఐఎస్‌ప్రకటించడాన్ని అమెరికా ఖండిరచింది. అల్`నూరి మసీదు 800 సంవత్సరా నాటిది కాగా, ఐఎస్ అధినేత అబూబకర్ అల్`బాగ్దాదీ తొలిసారిగా 2014 జులైలో ఇందులోనుంచే ఖలీఫా రాజ్యస్థాపన గురించి ప్రకటన చేశాడు. ఈ పురాతన మసీదును ఐఎస్ పేల్చివేయడంపై ప్రపంచవ్యాప్తంగా ఖండనలు వెల్లువెత్తాయి.

---------------

గల్ఫ్ దేశాల్లో పని చేస్తున్న భారత జాతీయుల స్నేహితులకు బంధువులకు సౌదీ ప్రభుత్వం విధించిన కుటుంబ సుంకం వర్తిస్తుందని భారత్ ఈరోజు తెలిపింది. భారత సంతతిపై ఈ పన్ను ప్రతికూల ప్రభావం చూపే పక్షంలో సౌదీ అధికారవర్గంతో ఈ అంశంపై చర్చించేందుకు భారత్ సిద్ధమని విదేశీ వ్యవహారాల అధికార ప్రతినిధి అన్నారు. వచ్చేనెల 1 నుండి ఈ పన్ను అమలులోకి రాన్నున్నది. భారత్ నుంచి కార్మికులు ఉద్యోగాలకు ఆ దేశం వెడతారని తమతో తమ కుటుంబాలను తీసుకుపోరని ఆయన అన్నారు.

---------------

ఆఫ్ఘనిస్తాన్‌లోని హెల్మండ్ ప్రొవిన్స్ రాజధాని లష్కర్‌గా ఈరోజు ఒక బాంకు వద్ద ప్రజలు తమ జీతాలు విత్ డ్రా చేసుకోవడానికి క్యూలలో నిలబడి వుండగా శక్తివంతమైన కారు బాంబు పేలుడు జరిగి 29 మంది మరణించారు. పవిత్ర రంజాన్ మాసంలో జరిగిన దారుణమైన దాడుల్లో ఇది తాజా దాడి. న్యూకాబాఉల్ బాంకు వద్ద ఈ బాంబు దాడిలో గాయపడిన 60 మందిని ఆసుపత్రికి తరలించారు. ఈ దాడికి తామే బాధ్యులమని ఇంతవరకు ఎవరూ ప్రకటించలేదు.

-----------

ఈరోజు సిడ్నీలో జరుగుతున్న ఆస్ట్రేలియన్ ఓపెన్ సూపర్ సిరీస్ బాడ్మింటన్ టోర్నమెంట్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి పివి సింధు, సైనా నెహ్వాల్, కిడాంబి శ్రీకాంత్, సాయి ప్రణీత్ ప్రవేశించారు. మహిళల సింగిల్స్ పోటీలో 5వ సీడ్, రియో ఒలింపిక్ సిల్వర్ మెడల్ విజేత సింధు చైనాకు చెందిన చెన్ గ్జియాగ్జిన్‌ను ఓడించి క్వార్టర్స్‌కు చేరుకుంది. మరొక మహిళల సింగిల్స్ మ్యాచ్‌లో భారత షట్లర్ సైనానెహ్వాల్ మలేషియాకు చెందిన సోనియా చెయాను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరకుంది. ఇక పురుషుల సింగిల్స్ రెండవ రౌండ్‌లో శ్రీకాంత్ కొరియాకు చెందిన ప్రపంచ నెంబర్ 1 సన్‌వాన్ హునును ఓడించారు. అలాగే సాయిప్రణీత్ చైనాకు చెందిన హువాంగ్ యుగ్జియాంగ్‌ను ఓడించి క్వార్టర్ ఫైనల్స్‌కు చేరుకున్నారు.

---------------

భారత్ - పాకిస్తాన్‌ల మధ్య ద్వైపాక్షిక అంశాలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవాలని భారత్ పేర్కొంది. భారత్ - పాకిస్తాన్‌పై ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి చేసిన వ్యాఖ్యలకు స్పందిస్తూ ఎంఇఎ ప్రతినిధి గోపాల్ బాగ్లె ఈ మాటలన్నారు. ఇదే విషయాన్ని యుఎన్ ప్రధాన కార్యదర్శికి కూడా తెలిపినట్లు చెప్పారు.

---------------

సిక్కిం ముఖ్యమంత్రి పవన్ చామ్లింగ్ ప్రత్యేక గూర్ఖాలాండ్ రాష్ట్ర ఏర్పాటుకు ఈరోజు తమ మద్దతు ప్రకటించారు. డార్జిలింగ్ కొండల ప్రజల రాజ్యాంగపరమైన డిమాండ్ దీంతో

నెరవేరుతుందన్నారు. వారి దేశభక్తకికి ఎంతగానో ఎదురుచూస్తున్న న్యాయం ఇందుమూలంగా లభిస్తుందని కేంద్ర మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు రాసిన ఒక లేఖలో పేర్కొన్నారు. దీని ద్వారా ఆ ప్రాంతంలో శాశ్వత శాంతి సౌభాగ్యం పరిఢవిల్లుతాయని సిక్కింకు ఎక్కువ ప్రయోజనాలు ఒనగూరుతాయని పేర్కొన్నారు.

--------------